# బీఆర్ఎస్ హయాంలో ఆకునూరు సమగ్రాభివృద్ధి



చేర్యాల : ఆకునూరులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

చేర్యాల, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ హయాంలో ఆకునూరు గ్రామం సమగ్రాభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆకునూరులో రూ.10 లక్షలతో శివాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశంగౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చీపురు రేఖామల్లేశంయాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో రూ.కోటితో రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని, దీంతో ప్రజలకు ఎంతో ఉపయోగంగా మారిందన్నారు. దశలవారీగా గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉల్లెంగుల ఏకానందం, రాంపూర్ సర్పంచ్ దినేశ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పాల బాలరాజు, ఏఎంసీ డైరెక్టర్ తాటికొండ సదానందం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, ప్రధాన కార్యదర్శి కోతి దాసు, ప్రచార కార్యదర్శి శనిగరం లక్ష్మణ్, పొరండ్ల వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ తాటికొండ వేణు, తౌట శ్రీశైలం, సోషల్ మీడియా ముచ్చాల వంశీ, మల్లమారి నవీన్, అరిగె కనకయ్య, తోట్ల సత్యం పాల్గొన్నారు.



మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

## మంత్రి హరీశ్‌రావును కలిసిన గ్రామస్తులు

చేర్యాల, అక్టోబర్ 5 : జిల్లా కేంద్రంలో ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావును గురువారం మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన లక్కమారికాపు సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. లక్కమారికాపు సంఘం సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. మంత్రి కలిసినవారిలో బీఆర్ఎస్ యువజన నాయకుడు వెంకటేశ్, లక్కమారికాపు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, గ్రామ అధ్యక్షుడు నర్సిరెడ్డి, సంఘం నాయకులు కర్రె పాపయ్య, కూస కిష్టయ్య, కడ్దూరి నర్సిరెడ్డి, అనుముల రాజశేఖర్‌రెడ్డి, గూడూరు రామచంద్రం, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కడ్దూరి వీరయ్య తదితరులు ఉన్నారు.

## నేడు కోహెడలో ఎమ్మెల్యే పర్యటన

కోహెడ, అక్టోబర్ 5 : హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ నేడు కోహెడ మండలంలో పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు బస్వాపూర్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహారం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 9.30 గంటలకు నాగసముద్రాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారని, మధ్యాహ్నం 2.30 గంటలకు కోహెడ ఎన్టీఆర్ కాలనీ పాఠశాలలో 'మన ఊరు –మనబడి' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. పల్లె దవాఖాన, మహిళా భవనం, సీఎస్సీ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని వివరించారు. ఆయా కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 5 : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని మద్దూరు గ్రామ సర్పంచ్ కంఠారెడ్డి జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలోని ఆరో వార్డులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఖాజాఆరీఫ్ ప్రత్యేక చొరవతో మంజూరైన రూ.9 లక్షలతో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు సర్పంచ్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలు ప్రగతిపథంలో ముందుకెళ్తున్నాయన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు దాసు మహేందర్, కో–ఆప్షన్ సభ్యులు సిద్దిఖ్, ఫసీ అహ్మద్, మాజీ ఎంపీటీసీ నర్సింహులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశం, మసీదు కమిటీ అధ్యక్షుడు షఫిక్ అహ్మద్, నాయకులు బాలకృష్ణ, బోయిని మనోహర్, రాజు, సాయిలు, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలి

చేర్యాల, అక్టోబర్ 5 : విద్యార్థులు లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని అడిషనల్ డీసీపీ(శాంతి భద్రతలు) మల్లారెడ్డి సూచించారు. గురువారం పట్టణంలోని ప్రతిభ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.అమరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ తదితర అంశాలపై విద్యార్థులకు అడిషనల్ డీసీపీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులను నమ్మొద్దన్నారు. చదువుకునే వయసులో ప్రేమ, పెళ్లి అని ప్రలోభాలకు గురికావద్దని, కష్టపడి చదువుకొని మంచి స్థాయిలో స్థిరపడాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, మహిళా పీఎస్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ కౌన్సిలర్ వసంత, స్వరూప, షీటీమ్ సభ్యులు సైదయ్య, హెడ్‌కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

ములుగు, అక్టోబర్ 5 : ద్విచక్రవాహనం అదుపుతప్పి ఇద్దరు యువకులు మృతిచెందిన ఘటన ములుగు మండలం నర్సాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ములుగు ఎస్సై విజయ్‌కుమార్ వివరాల ప్రకారం.. నర్సాపూర్ గ్రామానికి చెందిన చద్రి సాయికుమార్(22) తన స్నేహితుడు పొడిపల్లి నవీన్(22)తో కలిసి ద్విచక్ర వాహనంపై వంటిమామిడి వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో తునికిబొల్లారం వద్దకు రాగానే ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడ్డారు. ప్రమాదంలో సాయికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన నవీన్ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

# ఆడపడుచులకు కానుకగా బతుకమ్మ చీర



కొండపాక : బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి



దుబ్బాక టౌన్ : బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత

- ఎమ్మెల్సీ యాదవరెడ్డి
- మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 5 : తెలంగాణ ఆడపడుచులకు సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలను కానుకగా అందిస్తున్నారని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కొండపాక మండల కేంద్రంలో మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ చిట్టి మాధురితో కలిసి వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పుట్టింటి వారు ఏ విధంగా తమ ఆడపడుచులకు చీరను అందిస్తారో.. అదేవిధంగా సీఎం కేసీఆర్ మహిళలను తమ ఇంటి ఆడపడుచులుగా భావించి బతుకమ్మ చీరలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహదేవ్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఐలయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..**

దుబ్బాక టౌన్, అక్టోబర్ 5 : అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నదని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. దుబ్బాక ఆర్యవైశ్య భవనంలో మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాలను సమాన దృష్టితో చూసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో కమిషనర్ గణేశ్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

**మహిళలకు అండగా ప్రభుత్వం..**

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 5 : తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అండగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని 2,15వ వార్డుల్లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలు అందజేస్తూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్లు రమాదేవి, గోవిందు రవి, హరీశ్, కో–ఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండీ అయూబ్, మెప్మా ఆర్పీలు, పాల్గొన్నారు.

**తెలంగాణలో సంక్షేమ పాలన..**

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 5 : దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో సంక్షేమ పాలన కొనసాగుతున్నదని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి అన్నారు. పట్టణంలోని అన్ని రేషన్ దుకాణాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిలర్లతో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రహీం, బొగ్గుల చందు, మామిడి విద్యారాణిశ్రీధర్, కో–ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, ఇస్మాయిల్, బీఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**స్వరాష్ట్రంలో పండుగలకు ప్రాధాన్యత..**

గజ్వేల్, అక్టోబర్ 5 : స్వరాష్ట్రంలోనే సీఎం కేసీఆర్ నాయకత్వంలో పండుగలకు ప్రాధాన్యత లభిస్తున్నదని ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని అహ్మదీపూర్‌లో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలను పూజించే సంస్కృతి దేశంలోనే మన రాష్ట్రంలో మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నవీనాశ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, ఎంపీటీసీ ఆనందం, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు రమేశ్‌గౌడ్, అహ్మద్, నిజామోద్దీన్, ప్రభాకర్, ఎల్లయ్య, రామగౌడ్, నర్సింహులుగౌడ్ పాల్గొన్నారు.

**సింగాటంలో చీరల పంపిణీ..**

మండల పరిధిలోని సంగాటంలో బతుకమ్మ చీరలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తాటికొండ మధుసూదన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రామచంద్రారెడ్డి, సంతోష్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, స్వామి, సురేశ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ సర్కారులోనే సర్వమత సామరస్యత..**


దుబ్బాక, అక్టోబర్ 5 : బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సర్వమత సామరస్యత నెలకొందని ఎంపీపీ పుష్పలతాకిషన్‌రెడ్డి, జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి అన్నారు. దుబ్బాక ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ చీరలు, క్రీడా ప్రాంగణాలకు సంబంధించిన క్రీడా పరికరాలను సంబంధిత సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరశర్మ, ఎంఈవో ప్రభుదాస్ పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్‌కు అన్ని మతాలు సమానమే..**

కోహెడ, అక్టోబర్ 5 : సీఎం కేసీఆర్‌కు అన్ని మతాలు సమానమేనని ఎంపీపీ కొక్కుల కీర్తి అన్నారు. మండలంలోని బత్తులవానిపల్లిలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. అన్ని మతాల పండుగలకు కొత్త బట్టలు పంపిణీ చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ మల్లవ్వ, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట..**


ములుగు, అక్టోబర్ 5 : స్వరాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు అక్షితారెడ్డి అన్నారు. ములుగు మండలం నర్సంపల్లిలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆర్యోగం, రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ బొగ్గుల లక్ష్మి, ఉపసర్పంచ్ సందీప్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు భగవాన్ పాల్గొన్నారు.



హుస్నాబాద్ టౌన్ : రెండో వార్డులో బతుకమ్మ చీరలు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత



గజ్వేల్‌లో బతుకమ్మ చీరలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయొద్దీన్



గజ్వేల్ : అహ్మదీపూర్‌లో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్